# అహంత్రి

బి.వి. కొండలరావు



నర్సింగ్‌హోమ్ ముందు అంబులెన్స్ కీచుమంటూ శబ్దం చేస్తూ ఆగింది. స్ట్రెచర్ పైనున్న యువకుణ్ణి క్రిందకు దించి కంగారుగా లోనికి తీసుకుని వెళ్తున్నారు ఆసుపత్రి సిబ్బంది. స్ట్రెచర్ వెనుక ఇద్దరు భార్యాభర్తలు భయాందోళనలతో నడుస్తున్నారు. స్ట్రెచర్‌ని తీసుకుని ఎమర్జన్సీ రూమ్‌లోకి వెళ్ళారు సిబ్బంది. ఆ తల్లిదండ్రుల గుండెల్లో ఒకటే భారంగా ఉంది. మాటలు రావడం లేదు. ఈలోపు సుడిగాలిలా తోసుకొచ్చాడు ఒక యువకుడు వాళ్లనీ చూసి "అంకుల్ సురేష్‌కి ఏమైంది" టెన్షన్‌తో అడిగాడు.

ఆగిన ఆగ్రహాన్ని అనుచుకోలేకపోయాడు సురేష్ తండ్రి గురుదేవ్. ఒక్కసారిగా ఆవేశంతో "ఏమైంది బుద్ధిగా చదువుకుంటారని కాలేజీకి పంపితే ప్రేమా దోమా అని పిచ్చి పిచ్చి వేషాలు వేసి అది విఫలమైతే ఆత్మహత్య ప్రయత్నం, ఇదేకదా నేటి యువతరం చేస్తున్న పని? ఇంతకన్నా వీళ్ళు చేసేదేముంది" అంటూ ఉండగా డాక్టర్ ఎమర్జెన్సీ రూమ్‌లోంచి బయటికి వచ్చి "ఏమీ పర్వాలేదు హి ఈజ్ ఆల్ రైట్" అన్నాడు. గుండెలు మీద భారం తొలగినట్లు ఫీలయ్యారు ఆ తల్లిదండ్రులు

* * *

బాల్కనీలో కూర్చుని ఆలోచిస్తున్నాడు సురేష్. ఒకటే ఎడతెరిపి లేని ఆలోచనలు జోరీగల్లా మెద డంతా ఆవహించుకొని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి అది గమనించినా తల్లి రేవతి గబగబా కంగారుగా భర్త దగ్గరికి వెళ్ళి "ఏవండి మనబ్బాయిని చూస్తుంటే ఏదో భయంగా ఉందండి మీరైనా వెళ్ళి కాస్తధైర్యం చెప్పండి" అంది వేడుకోలుగా ఆ కన్నతల్లి మనసులోని ఆరాటాన్ని గమనించిన గురుదేవ్ హృదయం లిప్తకాలం చలించింది. మనసు మార్చుకుని బాల్కనీలోకి వెళ్ళబోతున్న గురుదేవ్‌కి జ్యూస్ గ్లాస్ అందించింది రేవతి.

తపోనిష్టలో వున్న మౌనికి వ్రతభంగమైనట్టు – శూన్యంలో నుండి నేలమీదకొచ్చాయి సురేష్ చూపులు. పక్కన తన తండ్రి నిలబడి ఉన్నాడు, గురుదేవ్ ప్రేమతో సురేష్ తలపై మృదువుగా నిమిరి జ్యూస్ గ్లాస్ అందించాడు. సురేష్‌లోని వ్యధ చిన్నగా మొదలై కట్టలు తెంచుకుని కన్నీరుగా ప్రవహించసాగింది. ఆ చిరు హృదయంలో కదలిన కదలికకు అడ్డుకట్టువేయలేదు గురుదేవ్. పక్కనే వున్న కుర్చీలో కూర్చుని నెమ్మదిగా తన మాటలను ప్రారంభించాడు.

సమస్యలకు పరిష్కారం కోసం ఎక్కడెక్కడో

వెదుకుతూ కాలాన్ని శ్రమని వ్యర్థం చేస్తే పరిష్కారం లభిస్తుందా? నేటి యువతరం మాత్రం యౌవన చాపల్యంలో ప్రేమ అనే ఆకర్షణలో పడి ఎలా నిర్వీర్యులుగా మారుతున్నారు. దేశానికి సమాజానికీ తీరని లోటు సమకూరుస్తున్నారు. నూత్నయౌవనంలో కలిగే మానసిక వికారాలే నిజమని భ్రమించి తమ నిండు జీవితాలు నాశనం చేసుకుంటున్న యువతరం గురించి చిన్న ఉదాహరణ చెబుతాను.

* * *

**అది విశాఖ జిల్లాలోని అతి సుందరమైన ప్రాంతం** పేరు అరకు వేలి వసంతకాలపు శోభతో పుడమి తల్లికి పచ్చని పట్టు బట్ట కప్పించినట్లుంది ప్రకృతి, చేయి తిరిగిన నేతగాడు నేసినట్టు వివిధ రంగు రంగుల పూలతో విరగబూసిన ఆ నేల మనసుకు ఆహ్లాదకరంగా ఉంది. గాలిలో దోబూచులాడే ఆ చిలిపి మేఘాలు శీతాకాలపు మంచు పొరలు కరుగుతుండగా నెమ్మదినెమ్మదిగా పైకి లేస్తున్నాడు సూరీడు. పక్షులు కిలకిల రాగాలతో పచ్చని ప్రకృతి శోభతో పూల సౌరభాలు గాలిలో చేరి విహరిస్తున్నాయి. నడకనేర్చిన పిల్లోడు నడిచినట్టు నెమ్మదిగా వెనకాలే ఎవరో తరుముతున్నట్లు వడివడిగా వస్తుంది విశాఖ నుండి వచ్చే పాసింజర్ రైలు. ఆ లోయలోని కొండలు చుట్టూ తిరుగుతూ పైకి ఎక్కుతూ క్రిందకి దిగుతూ నెమ్మదినెమ్మదిగా దిగా కదులుతుంది రైలు. విండోలోంచి ప్రకృతిని చూస్తున్న కొంతమంది ప్రయాణికులు ఎప్పుడూ చూసినదే అయినా కొత్తగా ఉన్నట్లుంది. గర్భిణీ స్త్రీలా నడవలేక నడవలేక నడిచివచ్చి ఆగింది అరకు స్టేషన్‌లో రైలు. ప్రయాణికులు దిగుతున్నారు హడావిడిగా ఉంది.

హేమంత్ M.C.A. పాసయ్యి ఫారెన్ కొలాబిరేషన్ కంపెనీలో ఇంజనీరుగా చేస్తున్నాడు. సంవత్సరం తరువాత ఇదే రావడం. "నీకోసమే ఎదురు చూస్తుంటాను" అన్న ప్రియురాలు మాట పదే పదే గుర్తుకొస్తుంది. కొద్ది క్షణాలలో ఆమెను కలుస్తున్నాననే ఆనందానికి వంతెన వేస్తూ వుండగా "బాబూ బండి కావాలా?" అని జట్కా బండివాడి పలకరింపు "అవును" అన్నట్లు తల ఊపాడు. అతను వెళ్ళే గ్రామం అరకు నుండి ఏడు మైళ్ళు.

బండి బాటపై టకు ... టకు ... అని శబ్దం చేసుకుంటూ పరిగెడుతుంది. చుట్టూ విరగబూసిన చెట్లతో చక్కని ప్రకృతి సోయగాలతో ఆహ్వానిస్తున్నట్లుంది ఆ ప్రాంతం. బండిలో కూర్చున్న హేమంత్ మనసంతా ఒకటే తొందర తన ప్రియురాలిని ఎప్పుడు కలుస్తానా అని. బండిలో కూర్చుని సుందర ప్రకృతి ప్రాంతాన్ని తిలకిస్తున్న హేమంత్ ఒక్కసారిగా ఉక్కిరి బిక్కిరి అయ్యాడు.

పసుపు పచ్చని తోటలోనుండి, అరవిరిసిన మందారంలో పరుగు పరుగున వస్తుంది లత! హేమంత్ ఒక్కసారిగా బండిలోంచి గెంతి ఆమె వస్తున్న వైపు పరిగెత్తాడు. వాన చినుకు కోసం ఆత్రంగా ఎదురు **చూసే చకోరంలా వస్తున్న లతకు వసంతకాలంలో** తన పూలబాణం ఎక్కుపెడుతున్న మన్మధుడులా కనిపించాడు హేమంత్.

నది సాగర సంగమం కోసం వస్తున్నట్లూ వస్తున్న లత సెడెన్‌గా వెనుతిరిగి పరిగెత్తసాగింది. ఒక్క క్షణం నివ్వెరపోయిన హేమంత్, తేరుకుని ఆమె వెనకే పరిగెట్టాడు. పక్క పకా నవ్వుతూ లేడిలా చెక చెకా పరిగెడుతుంది ఆమె వెనకాల అతను ఆమెని పట్టుకోవాలని అలా పరిగెడుతున్న లత రైల్వే ట్రాక్ ఉన్న గట్టెక్కి ట్రేక్ మధ్యలో పరిగెడుతుంది. ఆమె వెనకాల అతను , అతను ముందు ఆమె పరిగెడుతున్న లత ఒక్కసారిగా ఆగింది. ఎదురుగా వొంతెన దాని క్రింద సెలయేరొకటి ప్రవహిస్తుంది. అది చూసి భయమేసి ఆగింది. ఒకటే ఆయాసం, ఒగర్పు వెనకాలే పరిగెత్తుకుంటూ వస్తున్న హేమంత్ ఒక్క ఉదుకున ఆమెపై పడ్డాడు. ఆ తనువులు రెండిటి కలయిక ఆనందం చెందే సమయంలో వాళ్ళు అచేతనంలోనికి జారుకున్నారు. ఆకాశంలో ఉన్న పక్షులు జంటలు కిలకిల రాగాలు చేస్తూ పలకరిస్తున్నట్లున్నాయి. వారికి ప్రపంచంతో సంబంధం తెగిపోయింది. ఎంతకాలమో ఎడబాటయిన ఆ రెండు హృదయాలు ఊసులు చెప్పకుంటున్నాయి.

ఆమె:- ఎలా వున్నావ్? అతను:- ఊ .... నువ్వెలాగున్నావ్? గ్రహిలోంచి బుస్సున తాచుపాములా దూసుకొచ్చేస్తుంది రైలు. కౌగిట్లో ఒకరినొకరు.

ఆమె:- ఎంతకాలమైందో నిన్ను చూసి! అతను :- నేను కూడా! గాలికి పువ్వులు ఒకటినొకటి ముద్దాడుకుంటున్నాయి ట్రైన్ ట్రాక్ మధ్యలో బిగి కౌగిట్లో వాళ్ళు.

ఆమె :- ఏయ్ ... నువ్వు లేక క్షణం యుగంలా గడిచింది తెలుసా!


రైలు దూసుకొచ్చేస్తుంది అతను:- నాక్కూడా! దగ్గరై రైలు ఒక్కసారే ఢీకొంది "అమ్మా" అన్న అరుపు.

జట్కా బండి చక్రం. గతుకుల్లో పడి ఒక ఉదుట్న బండికున్న చెక్క సుతారంగా తగిలింది. హేమంత్ తలకు బాధా భరించలేక అరిచాడు. జట్కావాడు వెనకకు తిరిగి "తగిలిందా అబ్బాయి గారూ ఇక్కడ నుండి బాటింతే బాబూ! ఓట్లు కోసం మారాజులు చెప్పలరిగేలా తిరుగుతారుకానీ తర్వాత అసలేం పట్టించుకోరు. ఎప్పుడు బాగు పడుతుందో బాబూ ఈ రోడ్డు ఇంకో పావుగంటలో మన గ్రామం వచ్చేతాంది. కొంచెం అలాగే సదరుకు కూర్చోండి బాబూ! అన్నాడు.

* * *

గ్రామంలోకి బండి ప్రవేశించింది. అది రెండు పోర్షన్ల పెంకుటిల్లు ఇంటికిముందు చెక్కతో కట్టిన ఫెన్సింగ్ అందులో రకరకాలుగా పూలమొక్కలు ఆ ఇంటికి మరింత అందానిస్తున్నాయి. జట్కా బండి ఆ ఇంటి ముందుకు వచ్చి ఆగింది. దానిలో నుండి హేమంత్ సూట్‌కేస్‌తో దిగి జట్కా వాడికి డబ్బులిచ్చి ఇంట్లోకి ప్రవేశించాడు.

ఒకటే ఆనందం అతని మనసంతా ఆవరించుకుంది. ఆ ఇంట్లో లత టి.వి. చూస్తూ అటువైపుగా నిలబడి ఉంది. నెమ్మదిగా సూట్‌కేస్ కిందపెట్టి అడుగులో అడుగు వేసుకుంటూ ఆమె వెనకనుండి కళ్ళు మూసి "నేనెవరో చెప్పకోచూద్దాం" ముద్దుగా ప్రశ్నించాడు. కంఠాన్ని బట్టి హేమంత్ అని గుర్తించి, ఒక్కసారిగా విడిపించుకుని అతని చెంపమీద కొట్టింది. హేమంత్ బిత్తరపోయాడు. ఆమె ఎదపై మంగళసూత్రం. లత పరుగు పరుగున పక్కవాటలోని తన పడక గదిలోకి వెళ్ళి తలుపు దగ్గరకేసి జారబడి ఆయాసపడుతుంది. హేమంత్ మదిలో ఉవ్వెత్తున కెరటంలా లేచిన బాధ అతన్ని ఆవరించింది. ఆ బాధతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న హేమంత్‌కి ఇది కలా! నిజమో అని తెలుసుకోవాలనే ఆతృతతో నరాల్లోని రక్తాన్నంతా ఎవరో లాగేసినట్లనిపించింది. అలాగే కూలబడిపోయాడు అతని కళ్ళముందు ఆమె



ఎదపై మంగళసూత్రాలే మెరుస్తుంది.

ఒరేయ్ హేమంత్ ఎంతసేవయ్యిందిరా వచ్చి ప్రయాణం ఎలా జరిగింది? బాగానే జరిగుంటదిలే! హేమంత్ ఫ్రెండ్ రాజు ప్రశ్న అతనే సమాధానం అతనే మాట్లాడుకుంటూ పోతున్నాడు ఎదుటివాడితో సంబంధం లేకుండా! మొన్న జాతర జరిగింది మా బలే జరిగిందిలే! నువ్వొస్తావేమో అనుకున్నాం కానీ, నువ్వు రాలేదు! అన్నట్లు మరిచిపోయాను మీ ఇంటి పక్కన అద్దెకుంటున్న లతకు పెళ్ళయ్యిపోయింది. వాళ్ళ వాయినమ్మ పోతూ పోతూ లత పెళ్ళి చూడాలని కోరిందంట వాళ్ళ బావకిచ్చి పెళ్ళిచేసేశారు. కానీ ఆ ముసలావిడ మాత్రం ఇంకా బ్రతికే ఉందిరా! అంటూ హేమంత్ ఫీలింగ్ చూసి "ఏంట్రా అలా ఉన్నావ్?" అవున్లే ప్రయాణం చేసి అలసిపోయి ఉన్నావ్ కదా! స్నానం చేసి రెడీగా ఉండు మళ్ళీ వస్తాను. అంటూ వెళ్ళిపోయాడు.

ఏదో ఆవహించిన వాడిలా లేచినిలబడ్డాడు హేమంత్. తలంతా సమ్మెటతో కొట్టినట్లుంది. శక్తినంతా పాదాల్లోకి తెచ్చుకుని భారంగా అడుగు వేస్తూ కదిలాడు. తెంతా అగమ్యగోచరంగా కనబడుతుంది. అలాగే ఇంట్లోంచి బయటకి నడుచుకుంటూ వెళ్ళిపోయాడు. అప్పడే గుడి నుండి వచ్చిన హేమంత్ వాళ్ళ అమ్మ సూట్‌కేసి చూసి అబ్బాయి వచ్చాడని గుర్తుపట్టి "హేమంత్" "హేమంత్" అని పిలిచింది సమాధానం లేకపోయేసరికి "వీడికి. ఇంటికొస్తే అమ్మని చూడాలని ధ్యాసే ఉండదు. ముందు వాడికి స్నేహితుల్ని కలవాలనిపిస్తుంది అవును వీడు రుచిగా తిండి తిని ఎంతకాలం అయ్యిందో ఏమో! గుత్తివంకాయ కూరంటే ఇష్టం ముందు ఆ పని చూడాలి" అని తనలోతానే అనుకుంటూ వంటింట్లోకి వెళ్ళింది.


అతని చెవుల్లో ఘోర నిశ్శబ్దం, మది నిండి పెల్లుబికే ఆవేశం, అసహనం, కోపం, దుఃఖం సమ్మిళితమై మనోవేదన కలుగచేస్తున్నాయి. అతని ప్రియురాలు సుమంగళిగా కనబడిన దృశ్యమే ఫ్లాష్ లాగా తిరిగి తిరిగి కదులుతుంది. భరించరాని ఆవేదనతో అడుగులేస్తున్నాడు. హేమంత్ నడక నిద్రలో నడిచేవారి నడకలా ఉంది.

దారి పక్కనే చెట్టు మొదట్లో కూర్చున్న బిచ్చగాడు "ధర్మం చేయి బాబు" అన్న పిలువుతో ఇహలోకానికి వచ్చిన హేమంత్ తన పై జేబులో ఉన్న చిల్లరని బిచ్చగాడి సత్తు డొక్కులో వేసి ముందుకు నాలుగు అడుగులు వేసి మరలా వెనక్కి వచ్చి చివరగా మిగిలిన నోట్లు కూడా వేసి బయలుదేరాడు.

నోట్లతో తనకిక అవసరం లేనట్లు. బిచ్చగాడు "కొంపదీసి ఇవి దొంగనోట్లా" అనుకుంటూ ఆ నోట్లను పైకీ కిందకి చూస్తూ "మంచినోట్లే మారాజు సల్లగా ఉండాలి" అని దీవెనలుఅర్పించాడు. అప్పటికే హేమంత్ చాలాదూరం నడుచుకుంటూ వెళ్ళిపోయాడు.

సూర్యుడు అలసిపోయి తన వేడిమి తగ్గించుకుని తరలిపోతున్నాడు, అకాశం సింధూరపూత పూసినట్లయింది. ఆ వుంత బాటపై రెండెడ్ల బండి కట్టెలు మోస్తూ నెమ్మదిగా కదులుతుంది. లంబాడీ వనితలు కడవలతో నీళ్ళను ప ట్టకుని వెళ్తున్నారు.సాయంత్ర సమయాన దూరం నుండి చూసేవాళ్ళకు కదిలే ఆ కదలికలు కంటికి నీడల్లా కనిపించే ఆ దృశ్యం మందకింపు అవుతుందేమోగానీ హేమంత్ అదేమీ గమనించనట్లు కదులుచున్నాడు. ఇంతలో హేమంత్ అన్న పిలువు విని పక్కకి చూశాడు.

పొన్నచెట్టు క్రింద కూర్చుని రాలపూలతో మాల కడుతూ వుంటే "ఏరి తీసుకొచ్చిన పూలు ఆమె ముందు రాశిలాపోసిమరలా తేవడానికి వెళ్తున్న హేమంత్‌ని "ఇకచాలు ఈ పూలు సరిపోతాయి" అంది లత, రాలుతున్న పూలతోదాదాపు వేలంతా పేరుకుపోయింది. అచెట్టు మొదల్లో దేవుడి విగ్రహం పసుపుకుంకుమల్తో అలంకరించి ఉంది. కట్టినమాల దేవుడి మెడలోవేసి మోకాళ్ళమీద కూర్చుని కనులు మూసుకుని నమస్కరించసాగిందిలత. పక్కనే హేమంత్ కూడా దేవుడి ముందు తావేరిన పూలను ఉంచి నమస్కరించుకుంటున్నాడు. రాలుతున్న పూలు దేవుడి మీద వీళ్ళమీద పడుతున్నాయి. తర్వాత లేచి బయలుదేరబోతుండగా "హేమంత్ ఏం కోరుకున్నావ్" అని దేవుడు పాదాలపై కుంకుమను అతని నుదుటిపై పెడుతూ "ఏదో కోరుకున్నాను చెప్పాలంటావా?" లత సమాధానం వ్యంగ్యంగా "చెప్పమనేకదా" అంటూ దేవుడి దగ్గరున్న ఒక విడిపువ్వుని ఆమె తలలో పెడుతూ ఆమె కళ్ళల్లో కళ్ళుపెట్టిచూస్తూ "చెప్ప ఏమని కోరుకున్నావ్" ఆతృతగా అడిగాడు. "ఇప్పుడు నీదగ్గరకి ప్రేమికుల్లా వచ్చిన మనల్ని తరువాత భార్యాభర్తల్లా వచ్చేటట్టు చేస్తే మా ఆయనతో వచ్చి నీదర్శనం చేస్తానని మొక్కుకున్నా" అంటూ సిగ్గుతో పరిగెట్టుకుంటూ పోయింది. ఆశీర్వదించినట్లు చూస్తుంది చెట్టుక్రింద విగ్రహం, నడుస్తూ ఆగిన హేమంత్‌కు కలకరిగి ముందుకు సాగాడు.




* * *

వుంతకింద పారుతున్న సెలయేట్లో సందెవేళా బయలుదేరిన జాలరి వల విసిరాడు. ఆశగా వుంతబాటపై ఆవుల మందని అడవికి తోలుకెళ్ళిన కాపరులు వాటిని అదలించుకుంటూ ఇంటికి తిరిగి వెళ్తున్నారు. కల చెదిరి హేమంత్ నెమ్మదిగా నడుస్తున్నాడు.

లోయలా ఉన్న ప్రాంతం అది ఆ అంచు మీద నుండి క్రిందకి చూస్తున్నారు. హేమంత్ లతలు హేమంత్ అర్థం కానట్లుగా "హేయ్ ఇక్కడకెందుకు తీసుకొచ్చావ్?

లత:– ఇప్పుడు చెప్ప నిజంగా నేనంటే నీకు ఇష్టమేనా? కఠినంగా. ప్రకృతి తన చక్షువులతో గమనిస్తుంది. "నిజంగా నిజం" అంతకంటే గొప్పగా చెప్పలేకపోయాడు హేమంత్ ఎలా చెప్పాలో తెలీక.

లత:– పెద్ద గండం నుంచి తప్పించావ్! అంటూ రిలాక్స్ అయ్యి "రా ఇక్కడ కూర్చుందాం" అంటూ ఒక పక్కగా కూర్చున్నారు గాలికి లతలు తలాడిస్తున్నాయి, హేమంత్ గడ్డిపువ్వుని తెంపి అటూ ఇటూ చూస్తున్నాడు. లత:– "ఏయ్ ఏమైనా మాట్లాడు" అని ముందుగా అడిగింది. "నిన్ను ఒక ముద్దు పెట్టుకోవాలని ఉంది" అని అడిగాడు హేమంత్. లత:– "అలాంటివేవీ మా అమ్మ వద్దంది బాబు" హేమంత్ :– "అంటే మన గురించి మీ అమ్మకి తెలుసా"? కాస్త కంగారు ఆశ్చర్యం లత:–తెలుస్తే ఈ డొంకతిరుగుడెందుకు హాయిగా ఇంట్లోనే కూర్చుని మాట్లాడుకునేవాళ్ళంగా. హేమంత్:– అమ్మో అలాంటి ప్రేమలో థ్రిల్ ఉండదులే అని గడ్డిపువ్వువైపు చూస్తున్న హేమంత్ చెంపమీద ముద్దు పెట్టింది.

* * *

ఆమె పెదవులు తాకిన చెంప, ఆ చెంపను తాకిన తన చెయ్యిని చూసుకుంటూ గత స్మృతుల నుండి తేరుకుని ఆ బాటపై నెమ్మదిగా నడుస్తున్నాడు. పక్కనే పుష్ప చెట్టుపై పక్షి లయబద్ధంగా కూస్తుంది. తల అటువైపు తిప్పి చూశాడు హేమంత్, ఆ సాయం సమయాన ప్రకృతి వింత

వింత అందాలని చూపుతుంది. క్రింద శలయేరు శబ్దం చేసుకుంటూ పారుతుంది. చుట్టూ తనకి కనబడిన పకృతి లోకాన్ని చూశాడు ఇంత అందమైన పకృతిని వదిలి వెళ్తున్నానవే బాధ అతని కళ్ళల్లో ఎర్రగా కనిపిస్తుంది. కొమ్మమీద పక్షి అలాగే కూస్తుంది. హేమంత్ శిఖరం అంచున నిలబడి క్రిందికి చూశాడు చాలా లోతుగా ఉంది ఆత్మహత్య చేసుకుందామని దూకబోతుండగా హేమంత్ వెనక ఒక గన్ గురిపెట్టి ఉంది. వెనక్కి తిరిగి చూసి ఆశ్చర్యపోయాడు తనవెనుక నలుగురు భయంకరమైన తీవ్రవాదులు వాళ్ళు నలుగురు హేమంత్‌ని చుట్టుముట్టి గన్స్ గురిపెట్టారు. హేమంత్ వాళ్ళని నిస్సహాయకంగా చూసి చిరునవ్వు నవ్వి. "చచ్చిన మేకని బలి ఇచ్చినట్లు మీరు చంపాలా నేనే చావాలనుకుంటున్నాను" అనగానే ఒక తీవ్రవాది:- మేం నలుగురం నీకు గన్‌లు గురిపెట్టింది నిన్ను చంపడానికికాదు కిడ్నాప్ చేయడానికి నువ్విప్పుడు ఒక సోల్జర్! భారతమాత ముద్దుబిడ్డలాంటి వాడివి నిన్ను అడ్డం పెట్టుకుని మీ ప్రభుత్వం చేతిలో బంధీలై నరకం అనుభవిస్తున్న మా వాళ్ళని విడుదల చేయాలని డిమాండ్ చేస్తాం. అందుకే నిన్ను కిడ్నాప్ చేయడానికి వచ్చాం.

సురేష్ తర్వాత ఏం జరిగిందా అన్నట్లు ఆతృతగా చూస్తున్నాడు తండ్రివైపు.

ఆ సమయంలో హేమంత్ చాలా చాకచక్యంగా ప్రవర్తించి తీవ్రవాదుల్ని బందీలుచేసి ప్రభుత్వానికి అప్పచెప్పాడుఅతనికి భారత ప్రభుత్వంచే గొప్ప గొప్ప పురస్కారాలు లభించాయి అతను ఇప్పుడు ఒక మేజర్! ఆ క్షణం అతను ఆత్మహత్య చేసుకుని ఉంటే అవన్నీ సాధించేవాడా! యవ్వన చాడల్యంతో మీరు తప్పటడుగులు వేస్తే అది కనీ పెంచిన తల్లిదండ్రులకి, గురువులకి, సమాజానికి తద్వారా దేశానికి ఎంతో చేటు కలుగుతుంది. మీ కాళ్ళమీద మీరు నిలబడి మీకు ఆర్థిక స్వయం పోషకత్వం కలిగాక మీరు తీసుకునే ఏ నిర్ణయమైనా మిమ్మల్ని ఇబ్బందిపాలు చెయ్యదు. అలాగే సమాజానికి దేశానికి కూడా ఎంతోకొంత చేయూతనివ్వడం ద్వారా మీ బాధ్యతల్ని నిర్వహిస్తే సువిశాల భారతమాత ప్రేమతో పులకరించిపోతుంది. అంతేకాని క్షణకాలంలో తప్పుడు నిర్ణయాలు తీసుకుని నిర్వీర్యమవుతున్న యువతరం కళ్ళు తెరిచేదెప్పుడు ఆలోచించు. తండ్రిగా కాదు ఒక ఫ్రెండ్‌గా చెబుతున్నాను. జాగ్రత్తగా ఆలోచించుకో!

సురేష్ మదిలో తన తండ్రి చెబుతున్న మాటలు మార్మోగుతున్నాయి. కళ్ళు మూసుకున్నాడు. ఎక్కడో మిణుకు మిణుకు మంటూ అచేతనంలోనుండి చేతనంలోకి వస్తున్న వెలుగు. కళ్ళు తెరిచిన సురేష్ మొహంలో వెనుకటి ఆవేదన లేదు. ఆ కళ్ళు నిర్మలంగా ఉన్నాయి.స

"సమస్యకు పరిష్కారం ఆత్మహత్య కాకూడదు. ఇంకెప్పుడు ఇలాంటి ప్రయత్నం చేయనని మాటివ్వు" అని చెయ్యి ముందుకు చాపాడు తండ్రి గ.. షేవ్!




అచేతనంలోనికి నెట్టబడ్డాయి గతకాలపు జ్ఞాపకాలు తనతండ్రి చేతిలో చెయ్యి వేశాడు. గుమ్మం దగ్గర నిలబడిన తల్లి కళ్ళల్లో ఆనందం. కొడుకు చేతిని మృదువుగా నొక్కాడు. గతమంతా అగమ్యం ముందున్నది తాను చేరవలసింది గమ్యం. విశ్వప్రేమను కాంక్షించే శాంతిదూతలా ముందుకు కదిలాడు.

●


# ఉత్తర భారత యాత్రలు

| | | Frequency | Fare Rs. |
|---|---|---|---|
| 1. | Delhi- Badrinath-Kedarnath-Gangotri- Yamunotri- Delhi | Every Friday | 4,500/- |
| 2. | Delhi-Badrinath-Kedarnath Delhi | Every Mon/Fri | (Non-Ac)2,700/- (AC) 2,800/- |
| 3. | Delhi-Allahabad- Varanasi-Gaya-Ayodhya-Delhi | Every Friday | 3,200/- |

Fare includes accommodation, Veg. food enroute, transport and guide services. We are running approved LTC tours for Central Government employees. All tours are by Super Deluxe buses, starting from our New Delhi Office. Contact our offices at Bangalore Ph: 2262633, Vijayawada Ph: 576624, Madras Ph: 585253, Hyderabad Ph: 3307933, Bombay Ph: 4326895 for advance reservations.

మీరు ఢిల్లీ వచ్చినపుడు అధునాతన సౌకర్యములతో నిర్మింపబడిన 100 రూములు గల "హోటల్ సదరన్" లో బస చేయండి. ఢిల్లీలో రుచికరమైన గోంగూర, ఆవకాయ పచ్చళ్ళతో తెలుగు భోజనం, మా హోటళ్ళలోని అమరావతి / సుప్రభాత్ రెస్టారెంట్లలో లభించును.

**HOTEL SOUTHERN/SOUTHERN TRAVELS (P) LTD.**

(Recognised by Department of Tourism, Govt. of India)

ఢిల్లీలోని తెలుగువారి ప్రముఖ వాణిజ్య సంస్థ

18/2 Arya Samaj Road,
Karol Bagh, New Delhi-5,
Phones: 5782932,5739508
Fax: 011-5751308

A5, Pavan Palace,Ground Floor,
Opp: T.S.R. Complex,
Dwaraka Nagar,
Visakhapatnam-530 016.
Phones: 545565&541099

SUVARNA